## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:15 | బుధవారం సెప్టెంబర్ 30,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## క్యాన్సర్ ఔషధాల అధిక ధరలపై సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

### కొందరు బాగుపడితేనే అభివృద్ధి కాదు..!

## మోహన్ భాగవత్



2లో

## ఓ క్రమపద్ధతిలో ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం - సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే



2లో

# టీజీఎస్పీడీసీఎల్‌లో విస్తృతంగా 'ప్రజాబాట'



- ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు
- సీఎండీ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం
- టీజీఎస్పీడీసీఎల్ "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహణ

### టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

- 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌తో కొత్త రికార్డు
- రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీరుస్తున్న విద్యుత్ సంస్థలు
- తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో విద్యుత్ డిమాండ్ కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. నేడు మధ్యాహ్నం 3:52 గంటలకు 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదై సంస్థ చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదైంది.

2లో

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఒ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు, టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశానుసారం సంస్థ పరిధిలోని 21 సర్కిళ్లలో "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, లైన్ సిబ్బంది పాల్గొని ప్రజల మధ్యకు వెళ్లి విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మల కత్తిరింపు (ట్రీ ప్రూనింగ్), డీటీఆర్ యార్డుల పరిశుభ్రత, సబ్‌స్టేషన్ల పరిసరాల శుభ్రపరిచే పనులు, కలుపు మొక్కలు క్రీపర్స్ తొలగింపు, ప్రమాదకర పరిస్థితుల గుర్తింపు మరియు నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టారు.

2లో

### డా.ఆవాల హరిబాబుకు BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు



2లో

### న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్



2లో

- కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాశారు...
- న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి అన్నారు ఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు...

## మోదీని ఎదుర్కోలేక ఈసీ, ఈవీఎంలపై నిందలేస్తారా?:



2లో

హైదరాబాద్: ప్రధాని మోదీని ఎదుర్కొనే దమ్ములేక ఎన్నికల సంఘం, ఈవీఎంలపై నిందలేస్తారా? అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచినప్పుడు సీడబ్ల్యూసీకి ఈవీఎంలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.




2లో

## ఫిజికల్ స్టాకింగ్ కంటే సైబర్ స్టాకింగ్ ఎక్కువైంది

తిరుపతి: ఒకప్పుడు ఫిజికల్ స్టాకింగ్ ఎక్కువగా ఉండేదని.. ప్రస్తుతం సాంకేతికత వినియోగం పెరగడంతో సైబర్ స్టాకింగ్ ఎక్కువవుతోందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. సోషల్ మీడియా, ఫోన్‌లు, మెసేజ్‌ల ద్వారా మహిళలను ఇబ్బంది పెట్టడం, వెంటపడటం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయంలో 'స్టాకింగ్ నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్..

## జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది: చంద్రబాబు



2లో

రామాపురం: కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

- కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతోందన్న చంద్రబాబు
- పల్లె పండుగ 3.0కు రూ.11,085 కోట్లు
- గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లకు చర్యలు
- గ్రామీణాభివృద్ధిలో పవన్ కీలక మార్పులు
- ఉదయగిరిని పండ్లతోటల హబ్‌గా మారుస్తామని వెల్లడి

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29, 2026:**





ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, ఇతర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకలతో ఆసుపత్రి ఏర్పాటు చేసిందని, నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని, ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలను సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాల, తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం కల్పించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల పనులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ మల్లికార్జున్ తో కలిసి గోదావరి పుష్కరాలు 2027 లో భాగంగా గోదావరి పుష్కర ఘాట్ ఏర్పాటు, రహదారుల మరమ్మత్తు, వాహనాల నిలుపుదల, సౌకర్యాల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలో రైతులతో మాట్లాడుతూ గోదావరి పుష్కర పనుల నిర్వహణలో రైతులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన సరితకు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

**వెల్దండ, సెప్టెంబర్, 30(జనసముద్రం న్యూస్)**



వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుద్దటి శేఖర్-- అలివేల దంపతుల కుమార్తె గుద్దటి సరిత ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా సరితతో పాటు ఆమె తల్లిని శాలువాలతో సన్మానించి, ఉన్నత విద్యను కొనసాగించేందుకు రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు

ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ప్రతిభతో ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని అన్నారు. సరిత భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి వైద్యురాలిగా సేవలందించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు జోగయ్య, జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, వెల్దండ మండల బీసీ సెల్ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహా, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగయ్య, ఉపసర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య, పోలె అశోక్, వార్డు సభ్యులు సునీత ఆనంద్, కుమార్, నర్సింహా, మహేష్, బర్కం గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించాలి.

**•జాతీయ బిసి కమీషన్ మాజి సభ్యులు ఆచారి.**



ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గత 40 ఏళ్లుగా చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేసి,వారి డబ్బాలను తొలగించడం అన్యాయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ నేత తల్లోజు ఆచారి అన్నారు.

ఆసుపత్రి ఆవరణలో చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న డబ్బాలను మున్సిపల్ సిబ్బంది నిన్న తొలగించారు. దీంతో జీవనోపాధి కోల్పోయిన బాధితులకు అండగా నిలిచిన తల్లోజు ఆచారి, బాధితులతో కలిసి ఈరోజు ఆమనగల్లు పురపాలక సంఘ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. గతంలో పట్టణంలోని షాద్‌నగర్ రహదారిపై చిరు వ్యాపారుల డబ్బాలను తొలగించినప్పటికీ వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ స్థలం చూపించలేదని తెలిపారు. దీంతో పలువురు చిరు వ్యాపారులు జీవనోపాధి కోల్పోయి బ్రతుకుతెరువు కోసం వలస వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చిరు వ్యాపారం చేసుకుంటున్న వారి డబ్బాలను తొలగించడంతో వారిపై కూడా అదే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారాలను నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.

చిరు వ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని, డబ్బాలను తొలగించే ముందు వారికి సమాచారం ఇవ్వడంతో పాటు వెంటనే ప్రత్యామ్నాయ స్థలాలు, వ్యాపారానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల జీవనోపాధిని కాపాడేందుకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కండె హరప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్, కృష్ణా నాయక్, శ్రీశైలం యాదవ్, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గీత ఆచారి,కౌన్సిలర్లు సునీత ప్రశాంత్ నాయక్, మొక్తాల వెంకటయ్య, నిరంజన్ నాయక్, ధోళి, ఎర్రవోలు మహేష్, కో ఆప్షన్ నెంబర్స్ అల్లాజీ గౌడ్,కండె భాస్కర్,పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్,కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, వడ్డే రాజు, గోరటి భరత్, ఎర్రవోలు కృష్ణ, బైకనీ అశోక్, పెద్దయ్య, తోట మల్లేష్, గోజే ఆనంద్,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, చిరు వ్యాపారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీ=హూ సూర్యాపేట జిల్లా ఇన్చార్జికి ఘన సన్మానం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**





ఎమ్మార్పీఎస్ నూతన జిల్లా ఇన్చార్జి మేళ్లచెరువు ముక్కంటికి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ గారు శాలువా కప్పి పూలమాలతో ఘన సన్మానించారు నా శిష్యుడు మెళ్ళచెరువు ముక్కంటి అంచలంచెలుగా ఎదగాలి అని ఆశీర్వదించారు కుల సంఘాలు బలోపేతం కావాలని అన్నారు అలాగే జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య గారికి మరియు రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు మద్దం నాగేందర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ ఇన్చార్జి బెల్లంకొండ గురువయ్య గౌడ్ హుజూర్నగర్ ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథరెడ్డి ఐ ఎన్ టి యు జిల్లా కార్యదర్శి పాశం రామరాజు యాదవ్ ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు చింతకాయల రాము ఐ ఎన్ టి యు సి అగ్రికల్చర్ యూనియన్ అధ్యక్షులు సయ్యద్ అజ్మతుల్లా షేక్ బాషా తోట బిక్షం మక్కా ఆదినారాయణ గొల్ల నాగయ్య గొట్టిముక్కుల నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29, 2026:**



జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలోని కె.ఆర్. గార్డెన్స్‌లో మందమర్రి తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో కలిసి ఎఈఆర్ఓలు, బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనామోలీస్ సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, నోటీసులు జారీ అయిన ఓటర్లు సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించడం ద్వారా వారి ఓటు హక్కును ధ్రువీకరించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు సమర్పించిన ధ్రువపత్రాల వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దశను నిబంధనల ప్రకారం, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేలా ఎఈఆర్ఓలు, బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లు సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో అగ్ని ప్రమాదం

**•బట్టలు, మంచం తదితర వస్తువులు దగ్ధం.. తప్పిన ప్రాణనష్టం**

**దిల్సుఖ్‌నగర్ జన సముద్రం న్యూస్ :**



గడ్డి అన్నారం వీవీ నగర్ బస్టాండ్ సమీపంలోని ఓ ఇంట్లో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని బట్టలు, మంచం, ఇతర గృహోపకరణాలు మంటల్లో కాలిపోయాయి.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్‌తో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇంట్లోని పలు వస్తువులు కాలిపోవడంతో ఆస్తి నష్టం సంభవించింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

# మెడికల్ షాపుల్లో మందుల రేట్లు ఎమ్మార్పీ రేట్ల మీద 30% తగ్గించి అమ్మినా? మెడికల్ షాప్ యజమానులకు లాభదాయకంగానేఉంటుందని ప్రజల అభిప్రాయం.

**•అత్యున్నత న్యాయస్థానం సూచనలకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభిస్తుందని ఆశిస్తున్న ప్రజలు.**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**




అనేక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న బడుగు బలహీన వర్గాలు మరియు ఆర్థికంగా వెనుకబడి ఉన్న కోట్లాది మంది ప్రజలు. వ్యాధుల నివారణ కోసం ఆసుపత్రులకు వెళుతుంటారు.

ఆస్పత్రులకు వెళ్లిన ప్రజలు వైద్యులు సూచించే టెస్టులు చేసుకోవడానికే ముందుగా రోగులుఅధిక నిధులు వెచ్చించాల్సి వస్తోంది.

మెడికల్ టెస్టులకు రుసుము చెల్లించలేక పేషెంట్లు ముందుగానే ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.

మెడికల్ టెస్టులు పరిశీలించి డాక్టర్లు సూచిస్తున్న (కాంబినేషన్) మందుల చీటీ పట్టుకొని మెడికల్ షాపులకు వెళితే మందుల రేట్లు చూసి కోర్సుకు తగిన మందులు కొనలేక పేషంట్ల పేరెంట్స్ గుండె గుబెల్ మంటో0ది.

ఆర్థికంగావైద్యం చేయించుకునే శక్తి లేక అప్పో సొప్పో చేసుకొని ఆసుపత్రికి వస్తే రోగానికి తగు మందులు సూచించాల్సిన వైద్యులు ఇందుకు విరుద్ధంగా మెడికల్ షాపులకు లాభం చేకూరే విధంగా కాంబినేషన్ మందులు రిఫర్ చేస్తుండడంతో ఈ మందులకు అధిక రేట్లు చెల్లించలేక రోగులు పలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎమ్మార్పీ రేట్లకు 30 శాతం తగ్గించి అమ్మినా మెడికల్ షాప్ యజమానులకు లాభదాయకంగానే ఉంటుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. వైన్ షాపుల కంటే మెడికల్ షాపులలోనే అధిక లాభాలు సమకూరుతాయని మేధావు ల,ప్రజలఅభిప్రాయ0.

ఈకారణంగానే అధిక శాతం వైద్యులు తమ ఆస్పటల్స్ వద్ద మెడికల్ షాపులు తమ వారికే అప్పగిస్తుంటారు.

ఎమ్మార్పీ రేట్లపట్ల అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ అత్యధిక శాతం ప్రజలకు నిత్యావసరంగా మారిన మెడికల్స్(మందుల) ను అత్యావసర వస్తువుల జాబితాగా గుర్తించి మందుల రేట్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందనే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సూచనలు చేయడం పట్ల కోట్లాదిమంది ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మోరలో యూనిఫాంల పంపిణీ చేసిన సర్పంచ్

**జనసముద్రం సెప్టెంబర్ 29 లోకేశ్వరం**



లోకేశ్వరం మండలం ధర్మోర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీస్ ) లో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ విద్యార్థులకు సర్పంచ్ మరియు గ్రామస్తులు అందజేశారు

ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంద గణేష్ పంచాయతీ సెక్రెటరీ పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల పండుగ నిర్వహణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట్ మండలం, సెప్టెంబర్ 29, మెదక్ జిల్లా**

చిన్న శంకరం పేట మండలం సూరారం గ్రామంలో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించరు. గ్రామసభ ద్వారా గ్రామ దేవతల పండుగ నిర్వహణ కు కమిటీ వేశారు.



అధ్యక్షులు సిద్ది రెడ్డి గారి గోవర్ధన్ రెడ్డి

ఉపాధ్యక్షులు 1 నంద్యాల శ్రీనివాస్

2 షేక్ అక్బర్ మైనోద్దీన్

ప్రధాన కార్యదర్శి శంభుని రాజ్ కుమార్

సహాయ కార్యదర్శి చాకలి స్వామి

కోశాధికారి కొరివి సురేష్

ముఖ్య సలహాదారులు

తొంట దుర్గ పతి

కరణం శ్రీనివాస్

బూంగారి సత్యనారాయణ గౌడ్

బోండ్ల రామస్వామి

# జాతీయ పోషణ మహోత్సవం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29, 2026:**



భీమారం మండలంలోని ఖాజీ పల్లి, గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిదవ జాతీయ పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, జాతీయ పోషణ మహోత్సవ కార్యక్రమానికి ఖాజీ పల్లి, సర్పంచ్ కొండా శ్యామల-చంద్రశేఖర్, అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషక విలువలు తో కూడిన ఆహారం గురించి అవగాహన కల్పించడం తోందని, గ్రామంలోని లబ్ధిదారులు ప్రభుత్వం నుండి వస్తున్న పోషకాలతో కూడిన ఆహారాన్ని వినియోగించుకోవాలని కోరారు, అనంతరం పోషక విలువలతో కూడిన వంటల పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు, అంగన్వాడి సూపర్వైజర్ సుప్రీత, గ్రామపంచాయతీ కార్యదర్శి బండి రాజశేఖర్ పాల్గొన్నారు

# శాసన నిర్మాణంలో విద్యావంతులదే కీలక పాత్ర పట్టభద్రుల గళం ప్రజాస్వామ్యానికి బలం

- డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరూ 'ఫారం--18'తో ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి
- రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, పోటీ చేసిన శాసనసభ్యుల అభ్యర్థి కే. బాబురామ్ నాయక్ పిలుపు



**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌర చైతన్యం, విద్యావంతుల క్రియాశీలక భాగస్వామ్యం ఎంతో కీలకమని, తెలంగాణ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల నమోదు ప్రక్రియను అర్హులైన పట్టభద్రులందరూ బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలని పోటీ చేసిన శాసనసభ్యుల అభ్యర్థి, రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు ఇంజనీర్ కే. బాబురామ్ నాయక్ (ఎంటెక్) పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చట్టసభల్లో ప్రజా సమస్యలపై, విద్యా, ఉపాధి, నిరుద్యోగ సమస్యలపై గళమెత్తే సమర్థవంతమైన ప్రతినిధులను ఎన్నుకునే విశేషమైన రాజ్యాంగ హక్కు పట్టభద్రులకు మాత్రమే కల్పించబడిందని గుర్తుచేశారు. ఈ విశిష్ట అవకాశాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఉపయోగించుకుని ఓటరుగా నమోదు కావాలని కోరారు.

2026 సెప్టెంబర్ 28 నుంచి ప్రారంభమైన ఈ ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం 2026 నవంబర్ 1 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ (సాధారణ లేదా సాంకేతిక విద్య) ఉత్తీర్ణులై కనీసం మూడేళ్లు పూర్తయిన వారు (అనగా 2023 నవంబర్ 1 లేదా అంతకుముందు డిగ్రీ పూర్తి చేసినవారు) దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వివరించారు. సాధారణ శాసనసభ లేదా పార్లమెంట్ ఎన్నికల ఓటర్ జాబితా మాదిరిగా ఇది శాశ్వతం కాదని, ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతిసారీ ఓటర్ జాబితాను మొదటి నుంచే కొత్తగా రూపొందిస్తారు కాబట్టి గతంలో పట్టభద్రుల ఓటు ఉన్నవారు కూడా ప్రస్తుతం తప్పనిసరిగా తిరిగి నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు.

అర్హత కలిగిన వారు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక పోర్టల్ ద్వారా అంతర్జాలంలో (ఆన్‌లైన్) సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ సదుపాయం లేని వారు సంబంధిత తహశీల్దార్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి (ఎన్నికల నమోదు అధికారుల) కార్యాలయాలలో 'ఫారం--18' పూర్తి చేసి నేరుగా సమర్పించవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన డిగ్రీ పట్టా పత్రం లేదా తాత్కాలిక ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు లేదా నివాస ధ్రువీకరణ పత్రం, తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఛాయాచిత్రం జతచేయాల్సి ఉంటుందని తెలిపారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పట్టభద్రులు, నిరుద్యోగ యువత, ఉద్యోగులు నిర్ణీత గడువు ముగిసేవరకు వేచి చూడకుండా వెంటనే తమ దరఖాస్తులను పూర్తి చేసుకోవాలని, సమాజ మార్పులో విద్యావంతులు ముందంజలో ఉంటూ అర్హులైన తమ మిత్రులు, బంధువులను కూడా ఓటర్లుగా నమోదు చేయించేందుకు సహకరించాలని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ తరఫున కే. బాబురామ్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో వృద్ధులకు పండ్ల పంపిణీ




**చింతపల్లి, సెప్టెంబర్ 29 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ సూచనతో ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చింతపల్లి మండల శాఖ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నారోజు కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. దేశ సేవ, ప్రజల రక్షణ, ధర్మ పరిరక్షణ కోసం మోదీకి దేశ ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు. సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 4న రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అక్టోబర్ 9న అవయవదానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా అక్టోబర్ 11న గ్రామాలు, బస్తీలను దత్తత తీసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వీడియోలు, చిత్రాలను రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుక్కడపు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, చింతపల్లి వార్డు సభ్యులు నల్ల సైదులు, సోమరాజు, ప్రదీప్, గజ్జ అభినవ్, దండేటికారు మహేష్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు సైదులు, మోహన్ రెడ్డి, ఎస్.ఎస్. చారి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

- జనసేన దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి చందు నాయక్

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29.దేవరకొండ. జిల్లా. నల్గొండ**



నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించబడింది.

ఈ సమావేశానికి దేవరకొండ నియోజకవర్గ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్లు చిరాగ్ ప్రజీత్ గౌడ్, డాక్టర్ మణికంఠ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి గడల శ్రీనివాసరావును విద్యావంతులు, పట్టభద్రులు మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పట్టభద్రుల సమాచార సేకరణ ఎన్ రోల్ మెంట్ ప్రచార కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు వారు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,మహేష్, బాదేపల్లి నరేష్ గౌడ్, అరుణ్ గౌడ్, బలరామ్,డీకే అశోక్,కిషోర్ దేవరకొండ నియోజకవర్గ జనసేన నాయకులు ఒంటెద్దు మహేష్, ఎస్ నాగరాజ్ , ఎన్ శ్రీనివాస్, పి నవీన్ ,ఎస్ గిరి, కె మహేష్, కె నరేష్, పి సిద్దు, ఏ శ్రవణ్ ,జహంగీర్ కేతావత్ ,సురేష్, ఎండి అబ్బాస్, బ్రహ్మ చారి ,ఎస్ జి సంజయ్ ,బి రాజు వీర మహిళ కె సింధు నాయక్ కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వైద్యుల సంఘం పగ్గాలు శశికాంత్ రెడ్డికి





- నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**(జనసముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా బ్యూరో :**

జగిత్యాల జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ శశికాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చింత రమేష్, కోశాధికారిగా డాక్టర్ వాసాల శ్రీధర్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ వైద్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వైద్యుల మధ్య సమన్వయాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వైద్యులు, ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

జగిత్యాల జిల్లా వైద్యుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ వైద్యుల సంక్షేమంతో పాటు ప్రజారోగ్యానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపడతామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వైద్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నూతన అధ్యక్షుడిగా డాక్టర్ శశికాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చింత రమేష్, కోశాధికారిగా డాక్టర్ వాసాల శ్రీధర్ ఎన్నిక కావడంతో పలువురు వైద్యులు వారికి అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వైద్యుల సంఘం మరింత చురుకుగా పనిచేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రయాణికుడు పోగొట్టుకున్న పర్సును తిరిగి అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది

**(జన సముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా బ్యూరో**



హైదరాబాద్ డ్యూటీలో భాగంగా ఈరోజు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ూ21ు 5353 బస్సులో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడు తన పర్సును బస్సులో మరిచిపోయారు.

తిప్పన్నపేట గ్రామానికి చెందిన గుడికందుల శేఖర్, తండ్రి గంగారం గారు బస్సులో పర్సును మరిచిపోగా, విధుల్లో ఉన్న ఆర్టీసీ సిబ్బంది ఆ పర్సును గుర్తించి భద్రపరిచారు. అనంతరం జేబీఎస్ స్టేషన్ మేనేజర్ గారి సమక్షంలో, డిపో మేనేజర్ గారి అనుమతితో పర్సును అందులో ఉన్న రూ.11,630 నగదుతో సహా సదరు ప్రయాణికుడికి తిరిగి అప్పగించారు.

ప్రయాణికుడి సొమ్మును భద్రంగా కాపాడి, ఎలాంటి ఆశలకు తావులేకుండా యజమానికి తిరిగి అప్పగించడం ద్వారా ఆర్టీసీ సిబ్బంది తమ నిజాయితీ, బాధ్యతాయుతమైన సేవాభావాన్ని చాటుకున్నారు. ప్రయాణికుల భద్రతతో పాటు వారి వస్తువుల విషయంలోనూ ఆర్టీసీ సిబ్బంది చూపుతున్న బాధ్యత ప్రశంసనీయం.

ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది నిజాయితీని అభినందిస్తూ, వారికి అవసరమైన సహకారం అందించిన డిపో మేనేజర్ గారిని పలువురు అభినందించారు. సిబ్బందిలో బాధ్యత, నిజాయితీని ప్రోత్సహిస్తూ, ప్రయాణికుల పట్ల సేవాభావంతో ముందుకు నడిపిస్తున్న డిపో మేనేజర్ గారి విధానాన్ని ప్రశంసించారు.

ప్రయాణికుల నమ్మకమే ఆర్టీసీకి బలం.. నిజాయితీ, సేవాభావమే ఆర్టీసీ సిబ్బంది ప్రత్యేకత.

# పొదెం వీరయ్య పై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం: గోడిశాల రామనాథం.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్29.**



సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పై ఇటీవల కొన్ని పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్న కొన్ని నిరాధార, వాస్తవాలకు విరుద్ధమైన కథనాలను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం తెలిపారు.పొదెం వీరయ్య సుమారు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీతో కొనసాగుతున్న సీనియర్ నాయకుడని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, గాంధీ కుటుంబ రాజకీయ భావజాలానికి కట్టుబడి పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అందరికి తెలిసిన విధంగా ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా ఆరు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి, ములుగు నియోజకవర్గం నుంచి రెండుసార్లు, భద్రాచలం నియోజకవర్గం నుంచి 2018లో ఎమ్మెల్యేగా యెలలేని సేవలు అందించారు అని 2018-2023 మధ్యలో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జిల్లా లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా నిలిచి పార్టీని కాపాడిన వ్యక్తి పొదెం వీరయ్య అని, అలాంటి వ్యక్తిపై బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని తీవ్రంగా కండిస్తున్నట్టు తెలిపారు."పొదెం వీరయ్య రాజకీయ ప్రస్థానాన్ని, కాంగ్రెస్ పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను పక్కనపెట్టి, ఊహాగానాలు మరియు నిర్ధారణ లేని అంశాల ఆధారంగా కథనాలు ప్రచురించడం సరైన జర్నలిజం పద్ధతి కాదు" అని రామనాథం అన్నారు.ప్రజా జీవితంలో తనకు ఉన్న విలువలు, తనను నమ్ముకున్న కార్యకర్తల పట్ల బాధ్యతను కాపాడుకుంటూ పనిచేయడం వీరయ్య రాజకీయ ప్రస్థానంలో కనిపించే అంశాలని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం చిల్లర రాజకీయాలకు పాల్పడకుండా, ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలో పనిచేయడానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ భావజాలం, మహాత్మా గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తదితరుల ప్రజాస్వామ్య సామాజిక న్యాయ విలువల పట్ల వీరయ్య కి ఉన్న నిబద్ధతను ప్రశ్నించే ముందు, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని పూర్తిగా పరిశీలించాలని రామనాథం సూచించారు."వాస్తవాలు తెలుసుకోకుండా వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వార్తలు ప్రచురించడం మానుకోవాలి. నిరాధారమైన వార్తలకు ప్రజలు మోసపోకుండా వాస్తవాలను పరిశీలించాలి" అని ఆయన కోరారు.

# ఓటర్ల తొలగింపుపై టీజేఎస్ తీవ్ర ఆగ్రహం..



**అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలి: డి.ఎస్. ప్రవీణ్ కుమార్**

**మల్కాజ్‌గిరి, 29 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్):**

అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీయడమేనని తెలంగాణ జనసమితి (ుజీూ) మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అధికార ప్రతినిధి డి.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు.

మంగళవారం జిల్లా కేంద్రంలో విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి పౌరుడికి కీలకమైన హక్కు అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, తొలగింపులు జరిగితే వాటిపై పూర్తి పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు.ఓటర్ల తొలగింపు అంశంలో బీజేపీపై రాజకీయ ఆరోపణలు చేస్తూ, ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత వర్గాల వివరణ అవసరం ఉంది.ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేయాలని ఆయన కోరారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, తొలగింపులకు సంబంధించిన కారణాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు.

"ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య ఆయుధం. అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి" అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ జనసమితి ప్రజల పక్షాన పోరాడుతుందని ఆయన తెలిపారు.

# సీఈసీ జ్ఞానేశ్ ను అరెస్టు చేయాలి :- ముడావత్ మల్లేష్ నాయక్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29: డిండి :-**



భారత ఎన్నికల ప్రధానాధికారి సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను పదవి నుంచి తొలగించి,తక్షణమే అరెస్టు చేయాలని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముడావత్ మల్లేష్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బిజెపి మోడీ,అమిత్ షాలు ఖూనీ చేస్తున్నారని సామాన్య ఓటర్లను తొలగించి బిజెపికి లబ్ధి జరిగేలా ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ ని అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.గత ఐదు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ "ఓటు చోరీ" అంశాన్ని లేవనెత్తారని,పేదల ఓట్లను గంపగుత్తగా తొలగించి రాజకీయ లబ్ది పొందుతున్న బిజెపికి దేశాన్ని పాలించే హక్కు లేదని విమర్శించారు.దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఈ చర్య అనైతికమని తక్షణమే పార్లమెంట్లో ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిన సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను పదవి నుండి తొలగించి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన కోరారు.

## లోకల్ లారీలకు అన్యాయం: సీతానాగారం గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై స్థానిక చింతలపూడి లారీ అసోసియేషన్ ఆగ్రహం

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్29**

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సీతానాగారంలోని గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ (గోద్రెజ్ అగ్రోవెట్) యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరిపై స్థానిక చింతలపూడి లారీ అసోసియేషన్ యాజమాన్యం, డ్రైవర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ రవాణా లావాదేవీల్లో స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా, పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి లారీలను రప్పించి రవాణా చేయిస్తుండటంపై లోకల్ లారీ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.



స్థానిక చింతలపూడి లారీ అసోసియేషన్ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, గత కొంతకాలంగా ఫ్యాక్టరీ యాజమాన్యం స్థానిక లారీలకు ఉపాధి కల్పించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ఈ ప్రాంతానికి చెందిన వందలాది కుటుంబాలు లారీ రవాణా రంగంపైనే ఆధారపడి జీవిస్తుండగా, యాజమాన్యం పక్క రాష్ట్రం తెలంగాణ నుంచి లారీలను తీసుకువచ్చి ఇక్కడి లోకల్ లారీల ఉపాధిని దెబ్బతీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

దీనికి తోడు, ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా గట్టుపాటు కిరాయిలు (సరిపడా రవాణా ఛార్జీలు) ఇవ్వకుండా యాజమాన్యం తీవ్రంగా నష్టపరుస్తోందని స్థానిక లారీ యజమానులు ఆరోపిస్తున్నారు. సొంతంగా కనీసం ఒక్క లారీ కూడా లేని వ్యక్తులకు రవాణా కాంట్రాక్టులను కట్టబెడుతూ, దశాబ్దాలుగా నమ్ముకున్న లోకల్ లారీ అసోసియేషన్ సభ్యులను రోడ్డున పడేసే పరిస్థితిని తెచ్చారని వారు మండిపడ్డారు.

సొంత లారీలు లేని మధ్యవర్తులకు రవాణా కాంట్రాక్టులు ఇవ్వడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని అసోసియేషన్ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించి, తెలంగాణ లారీల రవాణాను నిలిపివేసి, స్థానిక లారీలకే పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయమైన, గట్టుపాటు కిరాయిలను చెల్లించాలని, లారీలు లేని వారికి ఇచ్చిన కాంట్రాక్టులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఫ్యాక్టరీ ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని స్థానిక లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చౌదరి సెక్రటరీ మనోజ్ తెలియజేశారు

## మల్లారెడ్డిపల్లిలో తొలి గ్రామసభ.. అభివృద్ధి పనులపై విస్తృత చర్చ





**చింతపల్లి, సెప్టెంబర్ 29 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో వీజీపీపీ తొలి గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు, నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి నల్ల సుమిత రఘుమారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణం, సామూహిక మురుగునీటి ఇంకుడు గుంతలు, రైతుల పొలాల్లో వ్యవసాయ నీటి కుంటలు, ధాన్యం ఆరబెట్టేందుకు కల్లాల నిర్మాణం, పశువుల కొట్టాల నిర్మాణం, బోరుబావుల నీటి పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి కుంటల నిర్మాణం, చెక్‌డ్యామ్‌ల ఏర్పాటు వంటి నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ఉపాధి హామీ కూలీలకు నిరంతరం పని కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని గ్రామసభలో చర్చించారు. గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రజల అభిప్రాయాలతో ఎంపిక చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపట్టాలని నిర్ణయించారు. ఈ గ్రామసభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, రైతులు, చింతపల్లి మండల సహాయక కార్యక్రమ అధికారి, టి ఏ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన వ్యాపార సంఘం సభ్యులు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 29.**

ధనార్జనే లక్ష్యంగా వ్యాపారాలు చేసుకుంటున్న ఈ రోజుల్లో సమాజ సేవకు తమ వంతు సహకారం అందించే క్రమంలో బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం ఎల్లప్పుడూ ముందుంటుంది. ఈ క్రమంలో ఏడుళ్లబయ్యారం పంచాయతీ పరిధిలోని గాండ్లబయ్యారం గ్రామానికి చెందిన పాపాల రాజ్యలక్ష్మి (55) కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు వైద్య చికిత్స కోసం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వర్తక సంఘాల అధ్యక్షులు గుండు



సురేష్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్తక సంఘాల ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ రాజ్యలక్ష్మి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, కుటుంబం రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవిస్తోందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఖమ్మంలోని ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లాలని సూచించినట్లు చెప్పారు. ఇప్పటికే ఉన్న ఆర్థిక వనరులు వైద్య ఖర్చులకు పూర్తిగా ఖర్చవడంతో హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఎక్స్ రోడ్ వర్తక సంఘాలు మరోసారి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నాయని స్థానికులు అభినందించారు. రాజ్యలక్ష్మి వైద్య చికిత్సకు మరింత ఆర్థిక సహాయం అవసరమని, దాతలు తమ వంతు సహకారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వద్ద వెలుగుల సందడి.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 29.**



పినపాక మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద గత కొన్ని నెలలుగా చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. గమనించిన గ్రామంలోని యువత స్థానిక ఉపసర్పంచ్ బోడా తిరుపతియ్య దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి సర్పంచ్ అరిగెల అలివేలు సహకారంతో పంచాయతీ నిధుల ద్వారా విద్యుత్ దీపాలను అమర్చడం జరిగింది. బొడ్రాయి వద్ద కొంతకాలంగా నిలిచిపోయిన లైటింగ్ వ్యవస్థను తాజాగా పునరుద్ధరించడంతో రాత్రి వేళల్లో బొడ్రాయి పరిసర ప్రాంతం వెలుగులతో కళకళలాడుతోంది. ప్రధాన కూడలిలో లైట్లు వెలగడంతో స్థానికులు, ప్రయాణికులకు రాత్రివేళల్లో సౌకర్యం కలగడంతో పాటు పరిసర ప్రాంతం మరింత ఆకర్షణీయంగా మారింది. లైటింగ్ పునరుద్ధరణపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించి సర్పంచ్, సెక్రటరీ, గ్రామస్తుల సహాయంతో పరిష్కార మార్గాన్ని చూపుతున్న ఉప సర్పంచ్ బోడా తిరపతయ్యను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తూ... సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్న తన ఆసక్తికి తగిన సహాయ సహకారాలను అధికారులు, ప్రజాప్రతినిధులు అందించాలని, బొడ్రాయి వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాల వెలుగులు నిరంతరం పనిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలతో భరోసా :ఎమ్మెల్యే పాయం.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 29.**

పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అనారోగ్య సమస్యలతో వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పినపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పాయం అందజేశారు. అత్యవసర వైద్య చికిత్స అవసరమైన సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పాయం తెలిపారు. అదేవిధంగా ఆడపిల్లల వివాహ సమయంలో పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 28 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున మొత్తం రూ.28,03,248 విలువైన చెక్కులను అందజేశారు. ఆడపిల్లల వివాహ సమయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందుతున్న సహాయం కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై షీ టీమ్స్ భరోసా కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 29.**



పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్స్ ద్వారా మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ .బయ్యారం ఎస్ఐ సురేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, పోలీసు అధికారులు మహిళలకు రక్షణ చర్యలు, వేధింపులపై ఫిర్యాదు చేసే విధానం, షీ టీమ్స్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తన వంటి సమస్యలను ఎదుర్కొన్నప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎలాంటి ఇబ్బంది ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, సమస్యలను దాచిపెట్టకుండా వెంటనే సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, ఇతర సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్, సందేశాల విషయంలో జాగ్రత్త వహించాలని చెప్పారు.

మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ అందుబాటులో ఉందని, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సహాయం పొందాలని కోరారు. మహిళలు తమ హక్కులు, రక్షణ చర్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ సిబ్బంది, మహిళలు, విద్యార్థినులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి అండ

- 110 మంది లబ్ధిదారులకు రూ.40.93 లక్షల ఆర్థిక సాయం
- నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**నరసాపురం సెప్టెంబర్ 29 జనసముద్రం ప్రతినిధి**

అనారోగ్యంతో వైద్య చికిత్స చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని 110 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.40,93,614 విలువైన చెక్కులను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.





వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్సలు అవసరమైన సమయంలో ఆర్థిక భారం కొంత మేర తగ్గించేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సీఎంఆర్ఎఫ్ అత్యవసర పరిస్థితులు, వైద్య చికిత్సల వంటి సందర్భాల్లో అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించే ప్రభుత్వ పథకం. "ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆర్థిక స్థోమత లేక వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న సహాయాన్ని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 110 మంది లబ్ధిదారులకు రూ.40,93,614 ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జగిత్యాల పట్టణ టీఆర్ నగర్‌లో ఘనంగా ఓర్సు దినోత్సవం



- ముస్లిం మైనార్టీల ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**(జనసముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా బ్యూరో**

జగిత్యాల పట్టణంలోని టీఆర్ నగర్‌లో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఓర్సు దినోత్సవ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, నిర్వాహకులకు, ముస్లిం మైనార్టీ సోదరులకు ఓర్సు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ఐకమత్యంతో పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

టీఆర్ నగర్‌లో నిరుపేదలకు జీఓ 59 కింద 116 మందికి పట్టాలు అందించడం జరిగిందన్నారు. దాదాపు 200 మందికి రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. టీఆర్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. నిరంతరం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవంతో జగిత్యాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, కౌన్సిలర్లు చాంద్ పాషా, లావణ్య రాజేందర్, పద్మ రాజేందర్, స్వప్న గిరిధర్, పవిత్ర మహేష్, మమత రామకృష్ణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జెల్ల రవీందర్, కార్యక్రమ నిర్వాహకులు సద్దాం హుస్సేన్, కోటగిరి మోహన్, మెన్నెనీ ప్రవీణ్ రావు, ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తి, ఆధ్యాత్మికతతో వేడుకలను నిర్వహించడం అభినందనీయం

- పలు చోట్ల అన్న సమారాధన లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం సెప్టెంబర్ 29 జనసముద్రం ప్రతినిధి**



వినాయక చవితి హిందువులకు ఎంతో పవిత్రమైన పండగల్లో ఒకటని, ఈ వేడుకల్లో అన్న సమారాధన కార్యక్రమాలను నిర్వహించడం భగవత్ సేవతో సమానమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం 3వ వార్డు కళాభవన్ వీధిలో వరసిద్ధి వినాయక 13వ వార్షిక మహోత్సవంలో ముగింపు వేడుకల్లో సోమవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అదే విధంగా బుధవారం మార్కెట్ లోని వినాయక స్వామి విగ్రహం వద్ద 59వ వార్షిక మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా మహా నివేదన చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తితో గణపతిని ప్రార్థిస్తే ఆయన కటాక్షంతో జీవితంలోని సమస్యలు తొలగి, ప్రజలకు శుభం కలుగుతుందని, చవితి వేడుకలను కమిటి సభ్యులు



భక్తి, ఆధ్యాత్మికతతో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో 3వ వార్డు కమిటీ సభ్యులు యాతం శ్రీనివాసరావు, యాతం వీర రాఘవులు, మొగ్గల నాని, సత్తిపండు, కొండబాబు, యాతం బ్రహ్మాజీ, మద్దాల బ్రహ్మాజీ, నార్ని రామకృష్ణ. కొడవటి కోటయ్య, వాసవి సుబ్బారావు, పేరూరి కిరణ్. సుబ్బారావు, అమర్ బాబు దొరబాబు, త్రినాధ్, వినాయక దేవస్థాన సభ్యులు, కమిటి సభ్యులు బుజ్జిబాబు, నేరెళ్ల కోటేశ్వరరావు, సంగడి బుజ్జి, ప్రసన్నాంజనేయులు, కడలి బాలు, ఎం సుబ్బు, కె అంజిబాబు, ఎస్ వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల.జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29, 2026:**



రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పథకాలను అధికారులు సమన్వయంతో పనిచేసి సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, రీ-సర్వే, సాదాబైనామా, 22-ఎ, భూభారతి, రెవెన్యూ సదస్సులు, ప్రజావాణి, కళ్యాణలక్ష్మి - షాదిముబారక్, కోర్టు కేసులు, ఆర్ ఆర్ చట్టం, ఇసుక, భూసేకరణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారం, పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియకు సంబంధించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేయడంతో పాటు, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులు, 22-ఎ కు సంబంధించిన భూ సమస్యలు, భూభారతి ద్వారా అందుతున్న దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులు, ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిశీలించి, అర్హత కలిగిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కోర్టు కేసులు, ప్రభుత్వానికి సంబంధించిన భూ వివాదాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఆర్ ఆర్ చట్టం క్రింద పెండింగ్‌లో ఉన్న రికవరీ కేసులను సమీక్షించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇసుక నిర్వహణ, రవాణా సంబంధిత అంశాలపై నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, అక్రమ రవాణాకు తావు లేకుండా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. భూ సేకరణకు సంబంధించిన కేసులలో రికార్డుల పరిశీలన, పరిహారం చెల్లింపులు, పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ అంశాలను నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్‌పాండే, అన్ని విభాగాల పర్యవేక్షకులు, మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి

**•నూతన స్కూల్ కమిటీ చైర్మన్లకు మదన్ మోహన్ అభినందనలు**

**•విద్యార్థులకు మెరుగైన వసతులు.. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చూడాలి**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**





లక్కిరెడ్డిపల్లి: మండలంలో నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ పాఠశాలల స్కూల్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లను లక్కిరెడ్డిపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ అభినందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పాఠశాలల అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది, విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేలా నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

నూతనంగా ఎన్నికైన స్కూల్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాఠశాలల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా పర్యవేక్షించాలని కోరారు.

పాఠశాలలు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని మదన్ మోహన్ తెలిపారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ డాక్టర్ ఎస్ఎండీ షఫీ నాయక్, మాజీ ఎంపీపీలు ఉమాపతి రెడ్డి, అంబాబతిన రెడ్డయ్య, గంగమ్మ గుడి చైర్మన్ సోడి వెంకటేశ్వర యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ జయరాములు,మాజీ మోడల్ స్కూల్ చెర్మెన్ మని, యనమల విశ్వనాథ్, సుధీర్, మాజీ సర్పంచ్ రవిరాజు,కావాలి ఆంజనేయులు, లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు పూజ, చింతకుంట పల్లి బాబు, రిజ్వాన్,కటావమీద ఆంజనేయులు, జగిలి సతీష్,గంట వెంకటకృష్ణ గరుస్వామి రమణ, కావలి కిరణ్,ఆదిమూలం రామచంద్ర, జానకీడు బాలు,ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరు హై స్కూల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక

**మొగల్తూరు సెప్టెంబర్ 29 జనసముద్రం ప్రతినిధి**





పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో చరిత్ర ప్రసిద్ధి చెందిన శ్రీ పెనుమత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు పూర్తి చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి కన్వీనర్ వర్ధమాన రవిశంకర్ సర్కార్ తెలిపారు. మొగల్తూరు ఎస్ఎంసి చైర్మన్గా యరుబండి దేవి గణేష్, వైస్ చైర్మన్ గా పీతాన్ని మావుళ్ళు, తోపాటు 13 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన ఎస్ఎంసి కమిటీ సభ్యులను కూటమి నాయకులు గుబ్బల నాగరాజు, మామిడి శెట్టి సత్యనారాయణ, బొన్నం నరసింహారావు, ముక్కు పుల్లయ్య నాయుడు, దేశంశెట్టి శ్రీనివాస్, డొల్ల రత్నం రాజు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మెన్ గా పేట సురేష్

**జన సముద్రం న్యూస్ 29/9/2026**




శ్రీ సత్యసాయి జిల్లా,అమడగూరు మండలం,చీకిరేవులపల్లి గ్రామపంచాయతీ, ఏ.రెడ్డివారి పల్లి గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నాడు ఎస్ఎంసి కమిటీ ఎన్నిక జరిగింది. ప్రధానోపాధ్యాయులు మోహన్ బాబు, ఉపాధ్యాయురాలు రోజా మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నిక జరిగింది.మొత్తం 18 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవ్వగా అందులో మూడవ తరగతి చదువుతున్నటువంటి పేట.గగన్ తండ్రి అయిన పేట సురేష్ కు 7 మంది సభ్యుల బలం ఏర్పడగా, ప్రత్యర్థికి ఆరు ఓట్లు వచ్చాయి.ఒక ఓటు ఆదిత్యంతో పేట.సురేష్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికయ్యాడు. వైస్ చైర్మన్ గా కొమ్ము.అరుణ ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైనటువంటి పేట.సురేష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని కల్పించినటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ పాఠశాల అభివృద్ధి కోసం,విద్యార్థుల హాజరకోసం,విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్దక.శివారెడ్డి,పెద్దక.శంకర్ రెడ్డి,కొమ్ము.రెడ్డప్ప, బోయముతక.కృష్ణమూర్తి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టు రద్దు చేయాలనే వ్యాఖ్యలను ఖండించిన ముదిగొండ ఎల్లేష్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29: డిండి :-**




నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని చారిత్రాత్మకమైన డిండి ప్రాజెక్టుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దు చేయాలని పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ నాయకులు,ఎంపీ డీకే అరుణ,ఎమ్మెల్సీ కోదండరాం,ప్రొఫెసర్ హరగోపాల్ చేసిన వ్యాఖ్యలను మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.ఆయన మాట్లాడుతూ పోరాటాలకు, తెలంగాణకు గుండెకాయ నల్లగొండ జిల్లా అని గుర్తు చేశారు.అలాంటి జిల్లాలోని ప్రాజెక్టుపై,ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా వారి వాక్యాలు ఉన్నాయని మండిపడ్డారు.దక్షిణ తెలంగాణలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించక ముందే దుందుభి నదిపై డిండి అనకట్టను ఆనాటి నిజాం ప్రభుత్వం నిర్మించిందన్నారు.ప్రస్తుతం డిండి ప్రాజెక్ట్ సాగునీటి ద్వారానే ఇక్కడి ప్రజలు సస్యశ్యామలంగా ఉన్నారని పేర్కొన్నారు.నల్లగొండ, పాలమూరు రైతుల మధ్య చిచ్చుపెట్టే అంశాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫ్లోరైడ్ తో బాధపడుతున్న నల్లగొండ ప్రజల సమస్యలు తీర్చడానికి డిండి ప్రాజెక్ట్ నుండి తాగు, సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితేనే నల్లగొండ,పాలమూరు,రంగారెడ్డి ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తారని తెలిపారు.

# బాలుడిపై లైంగిక దాడి.. దోషికి జీవిత ఖైదు

బాలుడి (13)పై అసహజ లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు జీవిత ఖైదు, రూ.25,500 జరిమానా విధించింది. దీంతో పాటు బాధితుడికి రూ.2 లక్షల నష్టపరిహారం మంజూరు చేస్తూ న్యాయమూర్తి ఎంకే పద్మావతి మంగళవారం తీర్పు వెలువరించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ మునావర్ హుస్సేన్ (30) హైదరాబాద్‌కు వలస వచ్చి పహాడీషరీఫ్ ఠాణా పరిధిలోని ఓ మదర్సాలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవాడు. 2025 ఫిబ్రవరిలో అతడు అందులో చదువుకునే బాలుడిని సమీప నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. విషయం బయటకి చెబితే అంతు చూస్తానని బెదిరించాడు. బాలుడు అనారోగ్యానికి గురి కావడంతో ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆరా తీయడంతో అసలు విషయం వెలుగు చూసింది. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు పహాడీషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తు తర్వాత కోర్టులో పోక్సో చట్టం కింద అభియోగ పత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన పోక్సో చట్టంలోని నాలుగు తీవ్రమైన నేరాలకు న్యాయస్థానం.. నాలుగు జీవిత ఖైదు శిక్షలు విధిస్తూ.. అన్ని శిక్షలు ఏక కాలంలో అమలు అవుతాయని తీర్పులో స్పష్టం చేసింది.

## ఎల్లారెడ్డిపేట మండలంలో అక్రమంగా ఇసుక రవాణాకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29**

ఎల్లారెడ్డిపేట్ మండలంలో రాత్రి సమయంలో పదిరే మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు ప్రయత్నించిన, పోలీసు వారిని చూసి పారిపోయిన పదిర గ్రామానికి చెందిన సుధాకర్ మరియు తిరుపతి రాజన్నపేట గ్రామానికి చెందిన నర్సింలు బొప్పాపూర్ కు చెందిన కుమార్ లపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినైనాదని ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్ రమేష్ గారు తెలిపినారు

## మాచర్లలో నేడే మండవ ఎంపీఎల్ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవం

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29**

మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ మైదానంలో బుధవారం ఉదయం 9.30 గంటలకు మండవ మాచర్ల ప్రీమియం క్రికెట్ లీగ్ (ఎంఎన్‌పీఎల్) ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ లీగ్‌ను ప్రారంభించనున్నారు. క్రీడాకారులు, నిర్వాహకులు, క్రీడాభిమానులు పాల్గొననున్న ఈ కార్యక్రమానికి సంబంధితులు హాజరుకావాలని నిర్వాహకులు తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మహనీయుల త్యాగాలు భావితరాలకు తెలియజేయడం స్ఫూర్తిదాయకం

**మహాత్మాగాంధీ జయంతోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం సెప్టెంబర్ 29 జనసముద్రం ప్రతినిధి**



మహనీయుల త్యాగాలు మహాత్మాగాంధీ ఆశయాలు భావితరాలలో చెప్పడం కోసం వారోత్సవాలు, పక్షోత్సవాలు నిర్వహించడం ఒక స్ఫూర్తి అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం నాలుగు రోజులపాటు శ్రీవిజ్ఞానవేదిక, క్విట్ ఇండియా స్థూప పునః నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న మహాత్మాగాంధీ జయంతోత్సవాల బ్రోచర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. శాంతి అహింస ఆయుధాలుగా స్వాతంత్ర్యం సాధించిన మహాత్మాగాంధీ ఆశయాలు నేటి యువత నెరవేర్చాలన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జాతిపిత మహాత్మాగాంధీ జయంతి జయంతోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. వివిధ ప్రాంతాల్లో గాంధీజీ ఆశయాలు వారి జీవిత చరిత్రపై ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తామని, 2వ తేదీన స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబీకులను సత్కరిస్తామన్నారు.

## ఉత్సాహంగా పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29**







విజయపురిసౌత్: పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు విజయపురిసౌత్ లో మంగళవారం ఉత్సాహంగా జరిగాయి.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాటశాలలో జరిగిన ఎస్ఎంసీ ఎన్నికల్లో ఆడెపు ధనలక్ష్మి చైర్మన్ గా,వైస్ చైర్మన్ గా కె.కోటేశ్వరి ఎన్నికయ్యారు.డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో చైర్మన్ గా రమావత్ జానకి,వైస్ చైర్మన్ గా బాల చెన్నయ్య,క్యాంపు-1 పాటశాలలో చైర్మన్ గా కె.నాగేశ్వరావు,వైస్ చైర్మన్ గా రజిని ,క్యాంపు-2 పాఠశాలలో చైర్మన్ గా యజ్ఞల మంజు,వైస్ చైర్మన్ గా ఏ.ధనలక్ష్మి,పిటీజీ పాఠశాలలో చైర్మన్ గా కె.యశోద,వైస్ చైర్మన్ గా ఎం.వెంకటేశ్వర్లు,లంకమోడు ఎంపీపీ పాఠశాలలో చైర్మన్ గా బి.సత్యారావు,వైస్ చైర్మన్ గా కె.రనిషా ఎన్నికయ్యారు.ఎన్నికైన వారిని మాచర్ల మండల ఎంఈఓ కోటేశ్వరరావు,స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు ,హెచ్ ఎం లు డి.జ్యోతి,వాణి రాణి,మల్లికార్జున రావు,వెంకటేశ్వర్లు నాయక్,శామ్యూల్ జోబ్,రాజ రాజేశ్వరి,విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు.

# 4వ వార్డు లో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం" పార్టీ ప్రచార కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 29;**



మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 4వ వార్డులో ఇన్చార్జి బృంగా రమణయ్య సారథ్యంలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు తాటిపర్తి అవినాష్ రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, కొమెర శివ, మహిళా నాయకులు తోటకూర దుర్గా, శైలజ మరియు సాగర్, ఆదినారాయణ మేస్త్రి, రాయనూతల కార్తీక్, ఉప్పుతోళ్ల వెంకటేష్, కొమెర శ్రీనివాస్, జనసేన తరపున అబ్దుల్లా, వీరయ్య, పానయ్య, సీనియర్ కార్యకర్తలు మరియు యువ కార్యకర్తలు,అభిమానులు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పటివరకు ప్రతి ఇంట్లో అందినటువంటి సంక్షేమ ఫలాలు మరియు అందని సంక్షేమ ఫలాల గురించి తెలుసుకొని వారికి భరోసా ఇచ్చి తదుపరి కార్యక్రమంలో వారందరికీ అందని సంక్షేమ ఫలాలు మరియు ఆ దగ్గర్లో ఉన్న సమస్యలైన డ్రైనేజీలు, రోడ్లు వాటన్నిటి గురించి వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**జనసముద్రం న్యూస్,చిన్న శంకరంపేట మండలం, సెప్టెంబర్ 29, మెదక్ జిల్లా:**
ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, బాధితుల కష్టాల్లో భాగస్వామిగా ఉంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మంగళవారం చిన్నశంకరంపేట మండలంలో పర్యటించారు.
ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తాను అండగా ఉంటానని వారికి భరోసను కల్పించారు. చందంపేట గ్రామానికి చెందిన విలేకరి తాటికొండ సుధాకర్ తండ్రి కృష్ణ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం జంగారాయ గ్రామానికి చెందిన బొమ్మరబోయిన కృష్ణ కుమార్తె కీర్తన ఇటీవల ప్రైవేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో చిన్న శంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు గడ్డం సురేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బందెల ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ చౌటకూరి శ్యామ్, యూత్ అధ్యక్షుడు దుర్గం మహేష్‌గౌడ్, సిద్ధ రాములు, బందెల బన్ని, కరోల అనిల్, దేవదాస్, ముత్యాలు, భూపాల్‌రెడ్డి, గడ్డం నందు, నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీపతి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు బందెల సుధాకర్, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, రామాయపల్లి సర్పంచ్ రేణుక తిరుపతి, మాజీ సర్పంచ్ గుగులోత్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ బాచుపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ తోట రమేష్, గజట్లపల్లి ఉపసర్పంచ్ రాజు, మండల నాయకులు తిగుళ్ల స్వామి, లాలు, దుర్గయ్య, గోపాల్‌నాయక్, బాబు, సురేష్, పాండు, మోహన్, నవీన్, ప్రభాకర్, రాజు, రమేష్, ఆకాష్, రంజిత్, రమేష్, కార్తీక్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం పలికిన నాయకులు, అభిమానులు, అధికారులు






**నెల్లూరు, సెప్టెంబర్ 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
పల్లె పండగ 3.0లో పాల్గొనేందుకు ఉదయగిరి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, కూటమి నాయకులు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి శ్రీ పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు

# ద్వారకాతిరుమల అంబేద్కర్ గురుకులంలో ఏకగ్రీవ ఎన్నిక

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 29 ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమల మండలంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో చైర్మన్ గా జుజ్జువరపు నాగ రాటలు, వైస్ చైర్మన్ గా ఉప్పులూరి కిరణ్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు తరపున మండల నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు కూడా అభినందనలు తెలియజేశారు.

# ఎస్ఎంసి ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులు ఎన్నిక



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 29:**
ఒంటిమిట్ట మండలం, నరవకాటిపల్లి గ్రామం, అరుంధతికాలనీ లోని మండలప్రాథమిక పాఠశాల లలో మంగళవారం జరిగినటువంటి యాజమాన్యకమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వి. నరసింహులు, మండలటీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఎస్. గఫార్ రహిమాన్, ఎస్సీ సెల్ సభ్యులు ఎమ్. పెద్ద సుబ్బయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగాచైర్మన్ గా ముట్లూరు. మీనా, వైస్ చైర్మన్ గా గొంటు. లక్ష్మీదేవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఎస్. గఫార్ రహిమాన్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వి. నరసింహులు, యం. పెద్ద సుబ్బయ్య, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చైర్మన్ గా మాచర్ల యేబు, వైస్ చైర్మన్ గా చల్లా రామాంజమ్మ ఎన్నిక

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,**



దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో గల జడ్పీ హైస్కూల్ లో విద్యాకమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ముటుకూరు గ్రామానికి చెందిన మాచర్ల యేబు ని ఛైర్మన్ గాను, వైస్ ఛైర్మన్ గా చల్లా రామాంజమ్మ ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది, దుర్గి ఎస్ ఐ పలువురు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం కు అపూర్వ స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు.





**నెల్లూరు, సెప్టెంబర్ 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉదయగిరి నియోజకవర్గం కాకొల్లువారిపాలెంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- పల్లె పండుగ 3.0 కింద రూ.11,085 కోట్లతో గ్రామీణాల్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, డిప్యూటీ సీఎం.
- సీఎం, డిప్యూటీ సీఎంలు సభా వేదిక మీదకు రాగానే సభికుల నుంచి అపూర్వ స్వాగతం.
- తమ మెళ్లో వేసుకున్న కండువాలను గాల్లో ఊపుతూ స్వాగతం పలికిన సభికులు.
- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నడుస్తూ ప్రజలకు అభివాదం చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్.
- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని చూసి ఆనందంతో డ్యాన్సులు చేసిన పలువురు మహిళలు.
- సీఎం, డిప్యూటీ సీఎం ర్యాంప్ వాక్‌ను తమ కుర్చీల్లో నుంచి లేచి ఫోన్లల్లో ఫొటోలు తీసుకున్న పలువురు సభికులు.
- పల్లె పండుగ కార్యక్రమం సందర్భంగా గత ప్రభుత్వంలో రోడ్లు, గ్రామాల దుస్థితి గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చాక చేసిన అభివృద్ధిని వివరిస్తూ వీడియో ప్రజంటేషన్
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, రామా నాయుడు, రామనారాయణరెడ్డి, ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, నేతలు.

# నాంపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**జన సముద్రం న్యూస్ ।**
**నల్లగొండ । నాంపల్లి । సెప్టెంబర్ 29:**



నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి గారి ఆదేశానుసారం నాంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టారు. నాంపల్లి తహసీల్దార్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా స్మార్ట్ రేషన్ కార్డులు ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే బియ్యం, ఇతర రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు రేషన్ కార్డు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.
అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.
స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలను సులభంగా గుర్తించడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకతకు అవకాశం ఉంటుందని నాయకులు తెలిపారు.
అర్హులైన కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు.
స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా నాంపల్లి తహసీల్దార్ యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు పార్టీ నాయకులు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక





**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 29**
**పల్నాడు జిల్లా, మాచర్ల,:**
మాచర్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా పగడాల విజయలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాచర్ల పట్టణంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బడుగుల శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింకల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి బృంగా రమణ, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగజ్యోతి తదితరులు ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
**ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ..**
బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. మహిళలను సంఘటితం చేసి బీసీ హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వకీల్ సాబ్ బత్తుల బాబూరావు, జిల్లా అధికార ప్రతినిధి బాధన్‌బాయి, జిల్లా కార్యదర్శి భీమవరపు శ్రీనివాసరావు, లక్ష్మణ్ పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీకి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు: టిడిపి నేత రూపేష్ కుమార్

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 29 ద్వారకాతిరుమల**



టిడిపి ద్వారకాతిరుమల మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్.

బీసీల గురించి మాట్లాడే ముందు మీ ఐదేళ్ల పాలనను గుర్తు చేసుకోండి అంటూ వైసీపీ నేత వెంకన్న బాబుకు టీడీపీ ద్వారకాతిరుమల మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ఘాటు కౌంటర్ ఇచ్చారు. రాజమండ్రిలో వైఎస్ఆర్‌సీపీ బీసీ సభలో వెంకన్న బాబు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.
**ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ**
గత వైసీపీ పాలనలో బీసీలకు ఏం చేశారో చెప్పి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం జ్యోతిరావు పూలే పేరును వాడుకోవడం సరికాదని, బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్న వైసీపీకి బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు.మీ భార్య మండల అధ్యక్షురాలిగా ఉన్నప్పుడు బీసీ కాలనీల్లో ఎంత అభివృద్ధి జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎంత అభివృద్ధి జరిగిందో చర్చిద్దామా.అంటూ ప్రశ్నించారు.
ఎన్టీఆర్ హయాంలో 20 శాతం బీసీ రిజర్వేషన్ కల్పిస్తే, చంద్రబాబు హయాంలో 33 శాతానికి పెంచారని, వైసీపీ ప్రభుత్వం దానిని 22 శాతానికి తగ్గించిందని, తిరిగి కూటమి ప్రభుత్వం 34 శాతానికి తీసుకువచ్చిందని రూపేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే ముందు తమ స్థాయిని గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు.

# రగ్బీ పోటీల్లో గురుకుల విద్యార్థిని సత్తా

**జనసముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29**




ఈ నెల 28వ తేదీన అచ్చంపేటలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన అండర్-14 స్కూల్ గేమ్ ఫెడరేషన్ రగ్బీ పోటీల్లో మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని డా.బీఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని సత్తా చాటింది.
9వ తరగతి విద్యార్థిని కె. లావణ్య రగ్బీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థిని లావణ్యను ప్రిన్సిపాల్ వాణి రాణి, పీడీ మహబూబ్ బీ, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,సెప్టెంబర్,30,2026

# దేశ గతిని మార్చగల శక్తి యువత సొంతం..!

## -యువత భవితకు భరోసా కార్యక్రమంలో జూలకంటి






**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29**

దేశ గతిని మార్చగల శక్తి యువత సొంతం..! ఉన్నతంగా చదివి, రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అవకాశాలను యువతరం అందిపుచ్చుకోవాలి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం స్థానిక ఎస్ కే బి ఆర్ ఇంటర్ కళాశాల నందు నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జూలకంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూలేని విధంగా విద్యలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నారని, యువతకు ఉద్యోగ, ఉపాధే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. మెగా డీఎస్సీ అంటూ దగా చేసిన ద్రోహి జగన్ రెడ్డి అని.., 16,850 టీచర్ల పోస్టులు భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వనిదే అని వెల్లడించారు. వైసీపీ మూకలు డీఎస్సీపై విష ప్రచారం చేస్తూ.., ఉపాధ్యాయులను ఘోరంగా అవమానించడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ హయంలో దాదాపు 2 లక్షల 85 వేల మందికి ప్రభుత్వ టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతోంది హర్షం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ అంటూ నమ్మ పలికిన వైసీపీ.. యువతను గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మార్చిందని మండిపడ్డారు. వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా యువత బంగారు భవితకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ నిరంతరం పాటుపడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భారత్ కుమార్, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ సింగంశెట్టి బాలయ్య, టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, కేశవరెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షులు కొమెర దుర్గారావు, గుత్తి వెంకటరామిరెడ్డి, నేరేటి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

## 214 మంది విద్యార్థుల రక్తదానం రక్తదాతలకు పండ్లు, ప్రశంసాపత్రాల పంపిణీ









**జన సముద్రం న్యూస్ ,
పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29**

మాచర్ల: అలుగురాజుపల్లి గ్రామం, మాచర్ల మండలంలోని న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్లో లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల మరియు గుంటూరుకు చెందిన తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాలకు చెందిన 214 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా విలువలను చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్లకు చెందిన పాస్ట్ జిల్లా గవర్నర్ లయన్ ఎన్. గోపీచందు , పాస్ట్ జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ వెంకట సుబ్బయ్య గారు, గుంటూరుకు చెందిన తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ ప్రతినిధి శివాజీ హాజరయ్యారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్నవారికి రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని వారు పేర్కొన్నారు.

రక్తదానం చేసిన విద్యార్థులకు అనంతరం పండ్లు, ప్రశంసాపత్రాలను పంపిణీ చేశారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. యువతలో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ సంస్థ కార్యదర్శి జున్నా శ్రీనివాసరెడ్డి , అకడమిక్ డైరెక్టర్ శ్రీ జున్నా చక్రధర్ రెడ్డి , డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి , మాచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ చారి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ బి. నరసింహారావు , ఏవో ఖాసిం , వివిధ విభాగాల అధిపతులు (హెచ్ఓడీలు), అధ్యాపకులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన విద్యార్థులను, నిర్వాహకులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

# సచివాలయ ఉద్యోగులపై కూటమి ప్రభుత్వం దాష్టికం: జక్కంపూడి రాజా



**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 29/జనసముద్రం న్యూస్**

న్యాయమైన డిమాండ్ల కోసం విజయవాడలో నిరసన తెలిపిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడాన్ని వైయస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తీవ్రంగా ఖండించారు.

మంగళవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా ఉద్యోగులని కూడా చూడకుండా రోడ్లపై ఈడ్చుకెళ్లి, వ్యాన్లలో కుక్కడం కూటమి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన వారిని ఎల్లో మీడియాలో 'బ్లేడ్ బ్యాచ్', 'పోరంబోకులు' అని సంబోధిస్తూ కించపరచడం దారుణమన్నారు. జగన్మోహన్ రెడ్డికి పేరొస్తుందనే అక్కసుతోనే చంద్రబాబు ఈ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, జీవో 11 పేరుతో ఉద్యోగులపై విపరీతమైన పనిభారం మోపుతున్నారని ఆరోపించారు. ప్రమోషన్లు, ప్రయోజనాలపై కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని, వైయస్సార్సీపి హయాంలోనే 1.15 లక్షల మందిని రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. వైయస్సార్‌సీపీ నిర్వహించిన గ్రూప్-1, కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ పరీక్షలపై సీబీఐ విచారణకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పని ఒత్తిడితో సీఐ అహ్మద్ అలీ మరణిస్తే, ఆ నెపాన్ని సచివాలయ ఉద్యోగులపై నెట్టడం దారుణమని ధ్వజమెత్తారు.

# ఎస్ఎంసీ ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారుల హవా

- 45 పాఠశాలల్లో అభ్యర్థులు ఏకగ్రీవం..
- రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు ఆదేశాలతో సమన్వయంతో పనిచేసిన పార్టీ శ్రేణులు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 29:**

ఒంటిమిట్ట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని మొత్తం 45 పాఠశాలల్లో ఎస్ఎంసీ కమిటీల ఏర్పాటుకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించగా, టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గటీడీపీఇన్‌చార్జిచమర్తి జగన్మోహన్‌రాజు ఆదేశాలు, సూచనల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందస్తుగా సమన్వయం చేసుకుని ఎస్ఎంసీ ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గ్రామాల వారీగా స్థానిక నాయకులతో చర్చలు జరిపి, పాఠశాలల వారీగా పరిస్థితులను సమన్వయం చేసుకుంటూ ఏకగ్రీవ ఎన్నికలకు కృషి చేసినట్లు పేర్కొన్నారు.

మండలంలోని 45 పాఠశాలల్లోనూ పార్టీ మద్దతుదారుల మధ్య సమన్వయం సాధించడం ద్వారా పోటీ లేకుండా కమిటీలు ఏర్పడేలా చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. జగన్మోహన్‌రాజు ఇచ్చిన దిశానిర్దేశంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.

కీలకంగా వ్యవహరించిన నాయకులు

ఎస్ఎంసీ ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారుల ఏకగ్రీవ ఎన్నికకు గజ్జల నరసింహారెడ్డి, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎస్.వి. రమణ, సాలాబాద్ బుజ్జి, తుమ్మలకుంట ఈశ్వరయ్య, ముద్దుకృష్ణారెడ్డి , చింతరాజుపల్లి రమణ, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, నల్లగొండు వెంకట సుబ్బారెడ్డి తదితరులు కీలకపాత్ర పోషించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఆయా గ్రామాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీలు విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల మౌలిక వసతులు, తల్లిదండ్రులుఉపాధ్యాయుల మధ్య సమన్వయం వంటి అంశాల్లో కీలకంగా పనిచేస్తాయని పార్టీ నాయకులు తెలిపారు. కొత్తగా ఏర్పడిన కమిటీలు పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు ఆకాంక్షించారు.

45 పాఠశాలల్లో ఎస్ఎంసీ కమిటీలు ఏకగ్రీవంగా ఏర్పడటంపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం ఇచ్చిన సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఏకగ్రీవ ఎన్నికలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు.

ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోట చేసుకోకుండా ఎలక్షన్లో ప్రశాంతంగా జరిగేలా సీ ఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ శ్రీనివాసులు బందోబస్తు ను ఏర్పాటు చేశారు.

# 14వ రోజు కొనసాగిన వీఆర్ఏల సమ్మె



**తూర్పుగోదావరి/ సీతానగరం/
సెప్టెంబర్ 29/ జనసముద్రం న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపుమేరకు, సీతానగరం మండల పరిధిలో వీఆర్ఏలు చేపట్టిన సహాయ నిరాకరణ, శాంతియుత ధర్నాలు 14వ రోజుకు చేరాయి. రోజువారీ కూలీలకు లభించే వేతనం కంటే తమకు తక్కువ గౌరవ వేతనం మాత్రమే వస్తోందని, సమయ పాలన లేకుండా అహర్నిశలు విధి నిర్వహణలో శ్రమిస్తున్నా ప్రభుత్వానికి పట్టకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని, ప్రమోషన్ల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని, కారుణ్య నియామకాల ప్రక్రియను కొనసాగించాలనే, గత కొన్నేళ్లుగా తాము విన్నవిస్తున్న ఈ డిమాండ్లు ప్రభుత్వం తీర్చలేనివి కావు అని, తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని స్థానిక వీఆర్ఏలు స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హామీలను నెరవేర్చి, తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సీతానగరం మండల వీఆర్ఏల సంఘం ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

# ఉదయగిరి సభలో వివిధ పనులను నిధులు మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన.








**నెల్లూరు, సెప్టెంబర్ 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

పెద్దిరెడ్డి పల్లె రిజర్వాయర్ కాల్వ పనులకు రూ. 52 కోట్లు మంజూరు చేస్తున్నాం.

సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్-1 నిర్మాణానికి అవసరమైన రూ. 85 కోట్లు ఇస్తాం.

డిఫెన్స్ మ్యానుఫాక్టరింగ్ హబ్ కు కావాల్సిన క్లియరెన్సులు ఇస్తాం.

సీబీజీ ప్లాంటుకు నిరంతరం విద్యుత్ అందించేలా సహకరిస్తాం.

సోమశిల డ్యామ్ భద్రతకు అవసరమైన నిధులను సమకూరుస్తాం.

క్రాకటూరు డిస్ట్రిబ్యూటరీ, వింజమూరు తాగు, సాగు నీటికి అవసరమైన రాజవోలు ఎత్తిపోతలను పూర్తి చేస్తాం.

కనిగిరి గ్రామంలో రోడ్లు, బీటీ రోడ్ల పునర్ నిర్మాణానికి వీబీజీ రామ్ జీ గ్రాంటు అందిస్తాం.

కనిగిరిలో 189 ఫ్లోరైడ్ గ్రామాల్లో మంచి నీటి సౌకర్యం కల్పిస్తాం. రూ. 100 కోట్లు మంజూరు చేస్తాం.

రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా ఓలేటివారి పాలెం, గూడురు, లింగ సముద్రం మండలాలకు తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం.

కనిగిరి-బల్లిపల్లె వద్ద ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు సహకరిస్తాం.

సమస్యలను పరిష్కారం చేసే బాధ్యత మాది, అందిపుచ్చుకునే బాధ్యత మీది.

మా అభివృద్ధిని చూడండి, సహకరించండి. ఇదే కూటమి పార్టీల కోరిక.

ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చే బాధ్యత మాది మాకు అండగా నిలిచే బాధ్యత ప్రజలది.

బహిరంగ సభ అనంతరం కాకొల్లు వారి పల్లె గ్రామంలో పల్లె పండుగ అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్.

సీఎం, డెప్యూటీ సీఎంలకు పూలు జల్లి స్వాగతం పలికిన గ్రామస్థులు.

ప్రజలకు అభివాదం చేస్తూ గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం,. డెప్యూటీ సీఎం.

గ్రామస్థులతో కలిసి గ్రూప్ ఫొటో దిగిన సీఎం, డెప్యూటీ సీఎం, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్.

# ఉదయగిరి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం.





**నెల్లూరు, సెప్టెంబర్ 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉదయగిరి నియోజకవర్గం కాకొల్లువారిపాలెంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ఇందులో భాగంగా రూ. 11,085 కోట్లతో గ్రామీణాల్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో సీఎం, డిప్యూటీ సీఎం ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**తూర్పుగోదావరి/ సీతానగరం/
సెప్టెంబర్ 29/ జనసముద్రం న్యూస్ :**

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 5 వేల రూపాయలు జరిమానా విధిస్తూ కాకినాడ ప్రత్యేక పోక్సో కోర్టు తీర్పు వెలువరించింది. 2020లో సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో 7 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కొవ్వూరుకు చెందిన గుమ్మడి రాజశేఖర్ (25)పై నేరం రుజువు కావడంతో ఈ శిక్ష ఖరారైంది. జరిమానా చెల్లించకపోతే మరో 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని, ఆ మొత్తాన్ని బాధితురాలికి అందించాలని కోర్టు ఆదేశించింది. అప్పటి ఈస్ట్ జోన్ డిఎస్పి పి. సత్యనారాయణ రావు నేతృత్వంలో శాస్త్రీయ ఆధారాలతో పటిష్టమైన చార్జిషీట్ దాఖలు చేయగా, స్పెషల్ పిపి పి. శ్రీదేవి సమర్థవంతంగా వాదనలు వినిపించారు. కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ప్రస్తుత డిఎస్పి జీవన, సీఐ ఎస్ వివి ఎస్ మూర్తి, ఎస్ఐ శ్రీను నాయక్ లను, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పి నర్సింహ కిషోర్ అభినందించారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# నూతనంగా ఏర్పరిచిన రైతు బజార్ ని ప్రారంభించిన కామినేని





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం సెప్టెంబర్ 29**
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాసరావు
కలిదిండి మార్కెట్ యార్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన రైతు బజార్ ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ఈ రైతు బజార్‌ను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతను అధికారులు చూసుకోవాలని ఇక్కడ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, నీడ, తూకాల్లో ఎలాంటి మోసాలు జరగకుండా డిజిటల్ స్కేల్స్ వంటి అన్ని వసతులను కల్పించాలని అన్నారు. రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వినియోగదారులతో స్నేహపూర్వక వాతావరణంలో వ్యాపారం చేసుకోవాలని అన్నారు. మన ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాత ప్రభుత్వమని రైతు సంక్షేమం కోసం మరిన్ని పథకాలను మరియు మౌలిక వసతులను తీసుకురావడానికి నేను ఎల్లప్పుడూ కృషిచేస్తూ ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు , నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొత్తా నాగేంద్ర కుమార్ , కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన విజయవంతం చేసిన అందరికి అభినందనలు:-జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, సెప్టెంబర్ 29 : జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు విభాగం సిబ్బంది, మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.
అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయడంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా రామాపురంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమం సజావుగా పూర్తయిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను విస్తృతంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించిందని ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.
ఇదే ఉత్సాహం, నిబద్ధతతో భవిష్యత్‌లో కూడా అత్యంత ప్రముఖులు, ప్రముఖుల పర్యటనలను, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ద్వారకాతిరుమల జడ్పీ హైస్కూల్లో ఏకగ్రీవ ఎన్నిక




**జనసముద్రం న్యూస్, ఏలూరు జిల్లా సెప్టెంబర్ 29 ద్వారకాతిరుమల**
ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో చైర్మన్ గా బొండాడ సాయి స్వప్న, వైస్ చైర్మన్ గా నందిగాం మనీషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వారికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు గారి తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషబాబు, జనసేన నాయకులు ముయ్యి శివకుమార్, మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు మహంకాళి గంగాధర్, మండల రాజ సెల్ ప్రధాన కార్యదర్శి ఊర్ల శ్రీను, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి తేలు భరత్ కుమార్, గ్రామ పార్టీ కార్యదర్శులు బొండాడ బలరాం, యాజిలి మణి కుమారి, యాజిలి జయరామ్, బొండాడ రమేష్ తదితరులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# ఎంఎం పురం జడ్పీ హైస్కూల్లో బాలల రక్షణ చట్టాలపై అవగాహన




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 29 భీమడోలు**
భీమడోలు మండలం ఎం.ఎం.పురం గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.స్వర్ణ వార్డు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పి. లక్ష్మీ సుజన ఆధ్వర్యంలో విద్యార్థులకు, గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం మైనర్లకు వివాహం జరిపిస్తే 2 ఏళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 హెల్ప్ లైన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.బాల కార్మిక నిషేధ చట్టం 1986 ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే 6 నెలల నుండి 2 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ.20 వేల నుండి 50 వేల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు.పోక్సో చట్టం 2012 ప్రకారం 18 ఏళ్ల లోపు పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే 10 ఏళ్ల నుండి జీవిత ఖైదు వరకు శిక్ష పడుతుందని, సెల్ ఫోన్ వాడేటప్పుడు అపరిచితులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. కె.వి.డి. ప్రసాద్, సిబ్బంది, చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ స్టాఫ్ చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డి హత్యలో పాత్రదారుల అరెస్ట్ తప్పదు..!

**- నాడు ఏకగ్రీవాల పేరుతో లక్షలు దన్నుకున్నారు**
**- నేడు ప్రజాస్వామ్యం అంటూ శ్రీరంగనీతులు..!**
**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ధ్వజం**



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల మండలం, సెప్టెంబర్ 29:**
వైసీపీ నాయకుడు నవులూరి చెన్నారెడ్డి గొంతు కోసి కిరాతంగా హత్య చేసిన కేసులో కీలక పాత్ర పోషించిన ప్రముఖల అరెస్ట్ లు తప్పదు అని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. మంగళవారం మండల పర్యటనలో భాగంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. దారుణంగా హత్య చేసి, ఆ కేసును నాపై నెట్టాలని జగన్ రెడ్డి, మాచర్ల మాజీ రామకృష్ణారెడ్డి చేసిన కుట్రలు హతుడి తండ్రి భాస్కర్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. త్వరలో హత్యకు తెరమాటుండి డ్రామాలు ఆడిన వారందరూ జైల్లో డిజిటల్ బుక్ లో పేర్లు రాసుకుంటారని అపహస్యం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలు గురించి వైసీపీ ప్రస్తావించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని ఎద్దేవా చేశారు. పత్రికలో ప్రకటనలు ఇచ్చి మరి ఆనాడు వైసీపీ ప్రభుత్వం ఏకగ్రీవాలను ప్రోత్సహించిందని, లక్షల్లో పదవులు అమ్ముకొని కోట్లు గడించారని దుయ్యబట్టారు. నామినేషన్ వేయకుండా టీడీపీ నేతలను అడ్డుకుని, వారిపై దాడులు చేసి.., కేసు పెట్టి.. సాగించిన దౌర్జన్యకాండను మరవను అని.., ఆ ఘాతుకానికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.
ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, పార్టీ నాయకులు సుమంత్ రెడ్డి, మల్లయ్య యాదవ్, హనిమిరెడ్డి, రామకృష్ణ, సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ ఏకగ్రీవ పాఠశాలలను ప్రత్యేకంగా సందర్శించి న పాణ్యం సుబ్రమణ్య స్వామి తల్లికి వందనం అందని ఎస్టీ విద్యార్థులకు విద్యా వరం నగదు బహుమతి





**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 29,**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎస్. ఎమ్. సి, ఎన్నికల ద్వారా ఏకీగ్రీవంగా పాఠశాలల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకోబడిన వారిని ప్రత్యేకంగా అభినందించిన నేషనల్ 'సేవా ట్రస్ట్' జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ( జెడ్ పి హెచ్ ఎస్) పాఠశాల ల నిర్వహణ కమిటీ ( ఎస్ ఎం సి ) ఎన్నికలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిశాయి. నియోజకవర్గంలోని మెజారిటీ పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్ లను , వైస్ చైర్మన్ లను ఎన్నిక అందరి మద్దతుతో ఏకగ్రీవంగా జరగడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ ల ద్వారా ఆ పాఠశాలలోని తల్లికి వందనం అందని ఎస్. టీ. విద్యార్థులలో ప్రత్యేకంగా గుర్తించి 'ఇంటర్నేషనల్ ఎన్. జి. ఓ,సేవా ట్రస్ట్ – జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ' చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి రైల్వే కోడూరు నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల తల్లికి వందనం అందని ఎస్. టీ.విద్యార్థులందరికీ ప్రత్యేకంగా జీవనజ్యోతి ఆనంద నిలయం సేవ ట్రస్ట్ ద్వారా నగదు బహుమతి అందిస్తారని ప్రత్యేకంగా తెలిపారు ఏకగ్రీవంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ లను , వైస్ చైర్మన్ లను నేషనల్ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి నేరుగా కలిసి , ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి,సంక్షేమం పరుగులు:

## రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.ధారు నాయక్



**జన సముద్రం న్యూస్ ,,సెప్టెంబర్ 29 పల్నాడు జిల్లా ప్రతినిధి**
విజయపురిసౌత్: కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతోందని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.ధారు నాయక్ అన్నారు.మంగళవారం విజయపురిసౌత్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు జరుగుతూ రాష్ట్రం ప్రగతి పథంలోకి వెళ్ళడంతో వైసీపీ ఖాళీ అయిపోతుందని ఎద్దేవా చేశారు.వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీ కి ప్రతిపక్ష హోదా రావడం కష్టమేనన్నారు.వచ్చే నెల 1 వ తేదీన అచ్చమ్మకుంట గ్రామంలో నూతన పశు వైద్యశాల ప్రారంభించడానికి నరసరావుపేట ఎంపీ లావు,ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి,జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా తో పాటు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు.
కూటమి నేతలు,కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, నాగేశ్వరరావు నాయక్,మస్తాన్,బాలస్వామి,రామ్ చంద్, పురాణం శ్రీను,సత్తిబాబు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట అసెంబ్లీకి త్రీ మెన్ కమిటీ వేయండి...

## రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమ రా వెంకట నరసయ్య..



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**
రానున్న రాజంపేట మున్సిపాలిటీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు నియోజవర్గ స్థాయిలో త్రీ మాన్ కమిటీ ని నియమించాలని నియోజవర్గ సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఇన్చార్జ్ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీమతి సబితమ్మకు మంగళవారం విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం పరిధిలోని నాయకులతో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీమతి సబితమ్మ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ దీపక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రానున్న రాజంపేట మున్సిపాలిటీలో సీనియర్ నాయకుడైన డాక్టర్ సుధాకర్ కు అవకాశం కల్పించాలని, వైయస్సార్ ప్రభుత్వ హయాంలో చైర్మన్గా పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని సమయంలో డాక్టర్ సుధాకర్ పోటీ చేయడం జరిగిందని, పార్టీ కష్టకాలంలో ఉన్న ప్రతిసారి డాక్టర్ సుధాకర్ పార్టీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ విశేష సేవలు అందించారని వెంకట నరసయ్య ఇంచార్జ్ మంత్రికి తెలుపడం జరిగింది. బీసీకి అవకాశం డాక్టర్ సుధాకర్ కు లాలు టికెట్ కేటాయిస్తే తప్పక విజయం సాధిస్తారని మంత్రికి వివరించారు. ఇక ఓసికి మున్సిపాలిటీ కేటాయిస్తే దశాబ్దాల తరబడి తక్కువ డాక్టర్ నవీన్ కు అవకాశం ఇస్తే పార్టీలోని అన్ని వర్గాలు మద్దతు ఇచ్చి గెలిపిస్తారని ఆయన మంత్రికి వివరించారు. పార్టీలో అన్ని వర్గాల వారిని కలుపుకునేందుకు అన్ని స్థానిక సంస్థల ఎన్నికలకు చెంది ఒక త్రిసభ్య కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి అవకాశం ఇస్తే పరాజయం తప్పదని ఏకపక్ష నిర్ణయాలతో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిని నిర్ణయిస్తే పార్టీకి ఓటమిఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అందరి అభిప్రాయం ఇదేనా అంటూ ఇంచార్జ్ మంత్రి సబితమ్మ ప్రశ్నించగా అవునంటూ నాయకులందరూ ఏకగ్రీవంగా బదులు ఇవ్వడం జరిగింది.
ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఆర్టీసీ జోనల్ చైర్మన్ మాజీ ఎద్దుల సుబ్బరాయుడు మేడ విజయ శేఖర్ రెడ్డి , డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్ జెసిబి సుబ్బారెడ్డి, సంజీవరావు వెంకటేశ్వర నాయుడు మామిల్లి ఈశ్వరయ్య ఉన్నం కిరణ్ స్వామి లేబాక నరసయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీ నరసయ్య పెద్ద ఎత్తున రాజంపేట నందలూరు ఒంటిమిట్ట మండలాల నుంచి నాయకులు పాల్గొన్నారు.

# స్కూల్ కమిటీ ఎన్నికలు టిడిపి కైవసం: మండల కన్వీనర్ బండ్లపల్లి కుళ్లాయప్ప.



**జనసముద్రం న్యూస్ నార్పల సెప్టెంబర్ 29:**
మండల వ్యాప్తంగా దాదాపు 46 పాఠశాలలు ఉండగా అందులో 42 పాఠశాలలో మాత్రమే ఎన్నికలు జరిగాయి. ఈ 42 పాఠశాలలో ఎన్నికలు జరగగా దాదాపు అన్ని పాఠశాలలో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు విద్య కమిటీ చైర్మన్ లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
నాలుగు చోట్ల మాత్రం చెదురు ముదురు సంఘటనలు జరగడంతో అధికారులు వాయిదా వేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బండ్లపల్లి కుళ్లాయప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యకు నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి పెద్దపీట వేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సరైన భోజనం, సరైన వసతి కల్పిస్తున్నామన్నారు.
అదేవిధంగా మండల వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం వచ్చాక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.
అందుకోసమే పాఠశాల విద్య కమిటీ చైర్మన్ లను ఎక్కువ శాతం టిడిపి మద్దతుదారులను ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నామన్నారు.
ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , ద్విసభ్య కమిటి సభ్యులు అలం నరసానాయుడు, జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసానాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# ముత్యాలపల్లి హైస్కూల్లో ఎస్ఎంసి ఎన్నిక ప్రశాంతం





**మొగల్తూరు సెప్టెంబర్ 29 జనసముద్రం ప్రతినిధి**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ నూతన పాలకవర్గం ఎన్నికలు పూర్తి చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ కన్వీనర్ పెనుమత్స రామరాజు మంగళవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ గా వాటాల బండిరాజు, వైస్ చైర్మన్ గా సాధనాల నాగలక్ష్మి, సంఘ సభ్యులుగా తిరుమనీ సావిత్రి, కొప్పనాతి మంగాదేవి, కొల్లాటి లలిత, బాలం యేసు బాబు, బెండమూరి లంక నాగరాజు, పాత బత్తుల పార్వతి, సోలా మరియమ్మ, తిరుమల శెట్టి కనకదుర్గ, కొల్లాటి కిరణ్ రాజు, పెద్ద సింగ్ నాగరాజు, బొక్క నాగరాజు, బుధసాముల శ్రీను, అడ్డాల వివి ముత్యాలరావు, కొల్లాటి ఏసు పాదం, ముత్యాల దుర్గాదేవి, ఇరుసుమండ కనకదుర్గ, మల్లెపూడి మహాలక్ష్మి తదితరులు ఉన్నట్లు ఆయన తెలిపారు. సంఘ సభ్యులతో ప్రమాణస్వీకారం మరియు తొలి సమావేశం పూర్తి చేసినట్లు రామరాజు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల పరిధిలో తల్లిదండ్రులు పెద్దలు గ్రామస్తులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

బుధవారం ,సెప్టెంబర్,30,2026

## నీటితిప్ప హైస్కూల్లో ఎస్ఎంసి ఎన్నిక ఏకగ్రీవం

**మొగల్తూరు, సెప్టెంబరు 29 జనసముద్రం ప్రతినిధి**

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం నీటి తిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి కన్వీనర్ అంగర వెంకట మురళీధర్ తెలిపారు. ఛైర్మన్ గా జనపాముల ఆంజనేయులు వైస్ ఛైర్మన్ బొక్క లక్ష్మీ కుమారి , సభ్యులుగా సుందర కనకదుర్గ, కొట్టు నాగ ముత్యవేణి, సిద్దిరెడ్డి నాగేశ్వరరావు, దిగమర్తి సూరిబాబు, బాలం బండయ్య, బొక్క కనకదుర్గ, చిన్నం సురేష్, గుబ్బల వెంకన్న, దొంగ దుర్గ, బొక్క నాగరాజు,




పాటీ లక్ష్మి, దాసరి రామాంజనేయులు, తెల్లాకుల గంగాభవాని, ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారని ఆయన తెలిపారు. ఛైర్మన్ జనపాముల ఆంజనేయులు మాట్లాడుతూ హై స్కూల్ అభివృద్ధికి ఓటమి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ ఎమ్మెల్యేలు బందారు మాధవ నాయుడు, కొత్తపల్లి సుబ్బారాయుడు సహకారంతో పాఠశాల అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రకటించారు.

ఏకగ్రీవంగా ఎన్నుకున్న పాఠశాల తల్లిదండ్రులకు కమిటీ సభ్యులకు పాఠశాల పరిధిలో పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్ఎంసి సంఘ ఛైర్మన్ ఆంజనేయులకు జనపాముల సుబ్బారావు మాజీ ఏఎంసి ఛైర్మన్ పోతునీడి బాలాజీ, బొక్క నాగరాజు మరియు పెద్దలు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉదయగిరి సభలో వివిధ పనులను నిధులు మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన.

**నెల్లూరు, సెప్టెంబర్ 29, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

పెద్దిరెడ్డి పల్లె రిజర్వాయర్ కాల్వ పనులకు రూ. 52 కోట్లు మంజూరు చేస్తున్నాం.

సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్-1 నిర్మాణానికి అవసరమైన రూ. 85 కోట్లు ఇస్తాం.

డిఫెన్స్ మ్యానుఫాక్టరింగ్ హబ్ కు కావాల్సిన క్లియరెన్సులు ఇస్తాం.

సీబీజీ ప్లాంటుకు నిరంతరం విద్యుత్ అందించేలా సహకరిస్తాం.

సోమశిల డ్యామ్ భద్రతకు అవసరమైన నిధులను సమకూరుస్తాం.

క్రాకటూరు డిస్ట్రిబ్యూటరీ, వింజమూరు తాగు, సాగు నీటికి అవసరమైన రాజవోలు ఎత్తిపోతలను పూర్తి చేస్తాం.

కనిగిరి గ్రామంలో రోడ్లు, బీటీ రోడ్ల పునర్ నిర్మాణానికి వీబీజీ రామ్ జీ గ్రాంటు అందిస్తాం.

కనిగిరిలో 189 ఫ్లోరైడ్ గ్రామాల్లో మంచి నీటి సౌకర్యం కల్పిస్తాం. రూ. 100 కోట్లు మంజూరు



చేస్తాం.

రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా ఓలేటివారి పాలెం, గూడురు, లింగ సముద్రం మండలాలకు తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం.

కనిగిరి-బల్లిపల్లె వద్ద ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు సహకరిస్తాం.

సమస్యలను పరిష్కారం చేసే బాధ్యత మాది, అందిపుచ్చుకునే బాధ్యత మీది.

మా అభివృద్ధిని చూడండి, సహకరించండి. ఇదే కూటమి పార్టీల కోరిక.

ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చే బాధ్యత మాది మాకు అండగా నిలిచే బాధ్యత ప్రజలది.

బహిరంగ సభ అనంతరం కాకొల్లు వారి పల్లె గ్రామంలో పల్లె పండుగ అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్.

సీఎం, డెప్యూటీ సీఎంలకు పూలు జల్లి స్వాగతం పలికిన గ్రామస్థులు.

ప్రజలకు అభివాదం చేస్తూ గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం,. డెప్యూటీ సీఎం.

గ్రామస్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగిన సీఎం, డెప్యూటీ సీఎం, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్.

## అక్టోబర్ 1న కొమెర వీరాస్వామి-వెంకమ్మ వర్ధంతి : మేకపోతుల శ్రీనివాసరెడ్డి,

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 29 :**

ఉద్యమ నేత కామ్రేడ్ కొమెర వీరాస్వామి - వెంకమ్మ వర్ధంతిని అక్టోబర్ 1వ తేదీన స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి తెలిపారు.

**మంగళవారంశ్రీనివాసరెడ్డివిలేకరులతో మాట్లాడుతూ..**

పేదల కోసం పాటుపడిన వ్యక్తులు కొమెర వీరస్వామి దంపతులన్నారు. ఆయన ముందు నుండి కమ్యూనిస్టు భావజాలంతో మాచర్లలో ఎన్నో ఉద్యమాలను నిర్వహించారన్నారు. ఆయన సిపిఐ టౌన్, ఏరియా, ఏఐటీయూసీ సెక్రెటరీగా పనిచేశారన్నారు. సొంత ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు, ఇంటి స్థలాల కోసం ఆయన చేసిన ఉద్యమం మరువలేనిదన్నారు.

గుంటూరు రోడ్డు లోని చెన్నకేశవ కాలనీ ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కొమెరా వీరాస్వామి



ఉద్యమ ఫలితంగానే మాచర్ల కు రైలు రావడం సాధ్యమైందన్నారు.

అదేవిధంగా కెసిపిలో యూనియన్ లీడర్ గా పనిచేసి ఎంతోమంది కార్మికులకు అండగా నిలిచారన్నారు. పట్టణంలోని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా సేవలందించడమే కాక, పట్టణంలో సొంత ఖర్చులతో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కార్యాలయాన్ని నిర్మించిన ఘనత ఆయనదేనన్నారు. స్నేహభావంతో ఉంటూ వేలాది మంది కార్మికులకు పని కల్పించి వెన్నుదండగా నిలిచిన వ్యక్తి కొమెరా వీరాస్వామి అన్నారు. ఆయన చేస్తున్న ఉద్యమాలకు భార్య వెంకమ్మ కూడా ఆయన అడుగు జాడలలో నడుస్తూ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అలాంటి సేవాభావం కలిగిన వ్యక్తుల వర్ధంతిని మనం జరుపుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు కొమెరా వెంకట్రావు, సిపిఐ గురజాల ఏరియా సెక్రటరీ మందపాటి రమణారెడ్డి, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా సెక్రెటరీ షేక్ సుభాని, టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు హాజరవుతారన్నారు. ప్రజలు, అభిమానులు, కార్మికులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గోపగుడిపల్లె హైస్కూల్ ఛైర్మన్‌గా దండు నాగేంద్ర



**రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,29**

రామాపురం మండలం గోపగుడిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ ఛైర్మన్‌గా దండు నాగేంద్ర ఎన్నికయ్యారు.

వైస్ ఛైర్మన్‌గా నాగేశ్వరి ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య, మౌలిక వసతుల కల్పనకు కమిటీ సభ్యులు సమష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. మండిపల్లె రాంప్రసాద్ రెడ్డికి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డికి గోపగుడిపల్లె రాజు కు నా నియామకం సహకరించిన అందరికీ ప్రత్యేకంగా నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్న పేరూరుఎస్ఎంసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయం

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

పెన్నపేరూరు పెన్న పేరూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జరిగినటువంటి స్కూల్ యాజమాన్య కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగజ్జల నరసింహారెడ్డి



ఆధ్వర్యంలోకదిరి ప్రతాప్ ఛైర్మన్గా చందనాల వెంకట లక్షుమ్మ వైస్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి గారు మాజీ ఛైర్మన్ కదిరి చంద్రపాల్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య మధు నిత్యపూజయ్య భాస్కర్ సుధాకర్ సుధాకర్, నల్ల సుధాకర్, తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల మెయిన్ స్కూల్ ఛైర్మన్ గా జిల్లెళ్ళ రాజశేఖర్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 29**

లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ ఎస్ మెయిన్ స్కూల్ నందు మంగళవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరావతి ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు తల్లిదండ్రులు చేతులెత్తే పద్ధతి ద్వారా జిల్లెల్ల రాజశేఖర్ ఛైర్మన్ గా, కవిత వైస్ ఛైర్మన్ గా విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక పరిశీలకులుగా రాయచోటి డైట్ లెక్చరర్ అసెంబ్లీ ఇలియాసర్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఎన్నికైన పాఠశాల కమిటీ ఛైర్మన్ జిల్లా రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పాఠశాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమరావతి పాఠశాల ఉపాధ్యాయులు సువర్ణముఖి రాధమ్మ వేమిరెడ్డి సుబ్బారెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు




## జగన్నాధపురం హైస్కూల్లో ఎస్ఎంసి ఎన్నిక ఏకగ్రీవం





**మొగల్తూరు సెప్టెంబర్ 29 జనసముద్రం ప్రతినిధి**

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం జగన్నాధపురం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంగళవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తి చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నికల కన్వీనర్ నిమ్మల రామకృష్ణ తెలిపారు. చైర్మన్గా పొన్నమండ ఓంకార్, వైస్ ఛైర్మన్ గా గుడియాల ఏసువాణి, సభ్యులుగా పలమూరి రసీనా, నూకల చిన్నరాజు, పాలపర్తి దాసు, ఆకన గోపికృష్ణ, కౌరు లావణ్య, రేవు బంధమ్మ, తిరుమనీ వరలక్ష్మి, నాగిడి శేషగిరి, మోకా మావుళ్ళమ్మ, బొడ్డు మణి దుర్గ, ఈవల నాగలక్ష్మి, టీ పార్వతి, బొమ్మిడి రామాంజనేయులు తదితరులు ఉన్నారని ఆయన తెలిపారు. నూతన ఎస్ఎంసి కమిటీ సభ్యులకే ప్రమాణస్వీకారం నిర్వహించి అనంతరం తొలి సమావేశాన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## ఎస్ఎంసీ ఛైర్మన్‌గా వాతాడి వెంకటేశ్వర్లు

**మొగల్తూరు, సెప్టెంబర్ 29 జనసముద్రం ప్రతినిది మొగల్తూరు**

గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దపల్లవపాలెం ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి వాతాడి వెంకటేశ్వర్లు ఛైర్మన్‌గా, మల్లాడి శివకృష్ణరాజు వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిరుమలశెట్టి సాయి హేమావతి, ఉపాధ్యాయురాలు మల్లాడి రత్నకుమారి, రేవు సత్యనారాయణ, వాటాల కృష్ణమూర్తి, కొప్పాడ రామారావు, మోకా శ్రీరామ్మూర్తి,



కొప్పాడ నాగరాజు, వాటాల దుర్గరాజు, బస్వాని ఏడుకొండలు, సుంకర బాబురావు, మైల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డు లో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం" పార్టీ ప్రచార కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,మాచర్ల టౌన్, సెప్టెంబర్ 29:**

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు "ఇంటింటికి టిడిపి" కార్యక్రమంలో భాగంగా 15వ వార్డులో ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లబ్ధిదారులకు అందిస్తున్న వివరాలను ఆశావాహులకు వివరిస్తూ సమస్యల పరిష్కారానికి భరోసా కల్పిస్తూ, ప్రజల చైతన్య పరుస్తూ నాయకులు మాచర్ల మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు, జిల్లా ఆర్యవైశ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరె యల్లమంద, బూత్ ఇంచార్జ్ బండ్ల బ్రహ్మం, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, బృంగా బాబు, రాయపాటి శ్రీనివాసరావు, చందు గౌడ్, మనోజ్, 15వ వార్డ్ లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మాచర్ల మున్సిపల్ రేస్‌లో కోమటి వీరేశ్వరరావు

## జూలకంటి అండతో కోమటి వీరేశ్వరరావు ప్రజాసేవ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 29;**

మాచర్ల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి రోజురోజుకూ రాజుకుంటోంది. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఈ రేసులో మొదటి నుండి నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజాసేవనే పరమావధిగా దూసుకుపోతున్న ప్రముఖ నాయకులు కోమటి వీరేశ్వరరావు పేరు ప్రస్తుతం నియోజకవర్గంలో మారుమోగిపోతోంది. మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పీఠం ఈసారి కోమటి వీరేశ్వరరావుకు దక్కాలని నియోజకవర్గ ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు, కీలక నేత జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెన్నంటే ఉంటూ..



ఆయన అడుగుజాడల్లో నడుస్తూ కోమటి వీరేశ్వర రావు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నిత్యం ప్రజల కష్టసుఖాలలో భాగస్వామి అవుతూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజాదరణను సంపాదించుకున్నారు. జూలకంటి బ్రహ్మానంరెడ్డి నాయకత్వంలో పట్టణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కోమటి వీరేశ్వర రావు లాంటి నిబద్ధత గల నాయకుడి అవసరం ఎంతైనా ఉందని స్థానిక ఓటర్లు, టిడిపి శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ బలోపేతానికి, అలాగే పట్టణంలో పలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు మరింత చేరువయ్యారు. నిత్యం ప్రజల కోసమే తపించే కోమటి వీరేశ్వరరావుకు మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కితే మాచర్ల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఇక్కడి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. జూలకంటి బ్రహ్మారెడ్డి ఆశీస్సులతో వీరేశ్వరరావు ఈ రేసులో తిరుగులేని నాయకుడిగా దూసుకుపోతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మండలంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ లో4 పాఠశాలల వాయిదా

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 30 పుల్లలచెరువు**

మండలంలో మొత్తం పాఠశాలలు 62 అందులో 58 పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించి చైర్మన్, & వైస్ చైర్మన్ లను ఎన్నుకున్నారని మండల విద్యాశాఖ అధికారులు ఎం వెంకట భాస్కర్, ఎం జె ఇందిరా ప్రసాద్ లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ 4 పాఠశాలలో కోరం లేక స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు వాయిదా వేసినట్లు తెలిపారు. వాయిదా పడిన పాఠశాలలు 1 ఎంపీపీ ఎస్ రంగన్నపాలెం,2 ఎంపీపీ ఎస్ చాపలమడుగు,3 ఎంపీపీ ఎస్ ఎం ఎర్రపాలెం 4 ఎం పి యు పి ఎస్ ఆర్ ఉమ్మడివరం

## యువకుడు దారుణ హత్య



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 29;**

పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేట పట్టణంలో యువకుడు దారుణంగా హత్య చేయబడ్డ సంఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. నర్సరావుపేట పట్టణంలోని కాసు బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ లో మద్యం సేవించి నిద్రపోయిన పెద్దచెరువు కి చెందిన తాపీ మేస్త్రి రాజేష్ (36) ను అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు రాయితో తలపై కొట్టి చంపారు. విషయం తెలుసుకున్న మృతుని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram